క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు సోమల విద్యార్థి



మహమ్మద్

సోమల: రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు సోమల ఉన్నత పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థి మహమ్మద్ రియాన్ ఎంపికయ్యాడని హెచ్ఎం తుంగా నాగరాజ గురువారం తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు సెలెక్షన్స్ మదనపల్లెలో నిర్వహించారని, అండర్–12 విభాగంలో రియాన్ ఎంపికైనట్టు చెప్పారు. ఈ నెల 29 నుంచి 31 వరకు కర్నూలు జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో అతడుపాల్గొంటాడని పీడీ కరుణానిధి చెప్పారు.

నెలాఖరులోపు ఈకేవైసీ చేసుకోవాలి

పలమనేరు: తమ కార్యాలయ పరిధిలోని పెన్షనర్లు ఈనెల 31లోపు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని స్థానిక ఎస్టీఓ మునిక్రిష్ణ గురువారం ఓ ప్రకటనలో కోరారు. ఇప్పటికే ఆధార్‌తో అనుసంధానం చేసిన మొబైల్‌తో సబ్‌ట్రెజరీకొస్తే ఈకేవైసీ ప్రక్రియ చేస్తామన్నారు. శని, ఆదివారాలు సెలవు దినాలైనప్పటికీ ఈకేవైసీ చేస్తామన్నారు.

మొక్కలు నాటారు



మొక్కలు నాటుతున్న అమ్మ ఒడి, గ్రీన్ కుప్పం సభ్యులు

రామకుప్పం: పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అమ్మ ఒడి సేవాశ్రమం వ్యవస్థాపకులు పద్మనాభనాయుడు అన్నారు. గురువారం మండలంలోని విజలాపురం కస్తూర్బా పాఠశాలలో అమ్మ ఒడి సేవాశ్రమం, గ్రీన్ కుప్పం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మొక్కలు నాటే కార్యక్రమానికి పూనుకున్నామని, ఇందులో విద్యార్థులను భాగస్వామ్యుల్ని చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రీన్ కుప్పం సభ్యులు మునుస్వామి, డాక్టర్ వరదరాజులు, చంద్రమోహన్, చంద్రశేఖర్, జానకిరాం, పాఠశాల ప్రిన్సిపల్ అమరావతి, ఝాన్సీరాణి పాల్గొన్నారు.

చెరువుల వేలం రూ.1.54 లక్షల ఆదాయం

చౌడేపల్లె: చెరువుల్లో చేపల పెంపకం కోసం నిర్వహించిన వేలంలో రూ.1.54 లక్షల ఆదాయం సమకూరినట్లు సర్పంచ్ ఓబుల్‌రెడ్డి తెలిపారు. గురువారం శెట్టిపేటలో మూడు చేపల చెరువులకు వేలం నిర్వహించారు. శెట్టిపేట చెరువు రూ.1,35,600, జ్ఞానాబింక చెరువు రూ.15,300, తుమ్మల కుంట చెరువును రూ.3,300లకు పాటదారులు కైవసం చేసుకున్నట్లు చెప్పారు.

భక్తి శ్రద్ధలతో ఉరుసు



పీర్లను ఊరేగిస్తున్న ముస్లింలు

యాదమరి: మండల కేంద్రంలోని ముస్లింవాడలో ఉరుసు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం పకికీటీ ముస్లింవాడలోని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మల్లెపూలతో అలంకరించిన పీర్లను పుర వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఉరుసు నిర్వాహకులు అన్వర్ బాషా, ముస్లింలు పాల్గొన్నారు.

21న ఏపీఎన్‌జీవోల కౌన్సిల్ సమావేశం

బంగారుపాళెం: ఏపీఎన్‌జీఓ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని విజయవాడలో ఆగస్టు 21, 22 తేదీల్లో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు రాఘవులు తెలిపారు. బంగారుపాళెం తాలూకా ఏపీఎన్‌జీఓల సర్వసభ సమావేశం గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, కౌన్సిల్ సమావేశానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరు కానున్నారని పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కార్యదర్శి రఘు, ఉపాధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, దుర్గాప్రసాద్, తాలూకా ఎన్‌జీఓ నాయకులు పాల్గొన్నారు.

చేనేత కళలకు ప్రభుత్వ ప్రోత్సాహం

చిత్తూరు రూరల్: దేశ సంస్కృతికి చిహ్నమైన చేనేత కళల ప్రోత్సాహానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని చిత్తూరు ఆర్డీఓ రేణుక అన్నారు. కళాభారతి హస్తకళల సంస్థ ఆధ్వర్యంలో చిత్తూరులోని సీఎం కల్యాణ మండపంలో గురువారం చేనేత హస్తకళలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. పలు ప్రాంతాలకు చెందిన చేనేత హస్త కళా ఉత్పత్తుల్ని ఒక్క చోట మేళాలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కళాకారులను ఆదరించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. మేళాలో కలంకారి, కొండపల్లి ఉత్పతులు ఉన్నాయని, ఆగస్టు 15 వరకు మేళా కొనసాగుతుందని నిర్వాహకులు సత్యనారాయణ తెలిపారు.

జోరుగా 'వార్డుబాట'



వార్డుబాటలో ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



క్లిక్..క్లిక్ : చిన్నపిల్లలతో సరదా..సరదాగా..

పుంగనూరు: పుంగనూరు మున్సిపాలిటీలో మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడిగురువారం నిర్వహించిన 'వార్డువాట' ఆద్యంతమూ ఉత్సాహంగా సాగింది. ప్రజలకు అభివాదం చేస్తూ, నవ్వుతూ పలకరిస్తూ, సమస్యలపై ఆరా తీస్తూ ఆయన మొత్తం ఐదు వార్డుల్లో పర్యటించారు. తన దృష్టికి ప్రజలు నివేదించిన సమస్యల్లో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించి వారి మన్ననలు అందుకున్నారు. స్కూలు పిల్లలు ఆయనతో కలిసి సరదాగా వార్డుబాటలో కలియతిరిగారు. వారితో కలిసి ఓ ఫొటోతీసుకుని వారి ముచ్చటను పెద్దిరెడ్డి తీర్చారు. అన్నిచోట్లా ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు.

వార్డుబాటలో 37 సమస్యలు

వార్డుబాట కార్యక్రమంలో తొలిరోజు 37 మంది అర్జీలు సమర్పించారు. ఉద్యోగాల కోసం 11 మంది వినతిపత్రాలు అందజేశారు. అలాగే ఇంటి స్థలాలు కావాలని ఆరుగురు, బదిలీలు చేయాలని 8 మంది, లోను మంజూరు చేయాలని ముగ్గురు, పెన్షన్లు కావాలని ఇద్దరు, ట్రైసైకిల్ కావాలని ఒకరు, వసతి గృహంలో సీట్లు కావాలని ఇద్దరు మంత్రికి వినతిపత్రాలు అందజేశారు. ఇదలా ఉంచితే, సచివాలయ వ్యవస్థలో వలంటీర్లు ప్రజల ఇంటికి వెళ్లి సమస్యలు పరిష్కరిస్తుండడంతో సమస్యలు చాలావరకు తగ్గాయని మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా తెలిపారు.



ఎన్ఎస్ పేటలో ఆంజనేయస్వామి ఏకశిలా విగ్రహాన్ని పరిశీలిస్తున్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీభరత్



ఆర్వో ప్లాంటు ప్రారంభోత్సవంలో...

నేడు వార్డు బాట..

వార్డుబాటలో భాగంగా శుక్రవారం 17వ వార్డులోని చింతలవీధి నుంచి ప్రారంభం అవుతుందని మున్సిపల్ చైర్మన్ తెలిపారు. మంత్రి 14, 16, 17, 18, 21, 22, 23 వార్డులలో పర్యటిస్తారని, నానబాలవీధి, ఎంబీటీ రోడ్డు, నాగపాళ్యం ప్రాంతాలలో వార్డుబాట ముగుస్తుందని చెప్పారు.

ఆర్టీఓ కార్యాలయానికి స్థలం మంజూరు

- డీటీసీ నిరంజన్‌రెడ్డి వినతిపై స్పందించిన మంత్రి పెద్దిరెడ్డి



మంత్రిని కలసిన డీటీసీ నిరంజన్‌రెడ్డి, ఎంవీఐ

పుంగనూరు రవాణాశాఖ యూనిట్ కార్యాలయానికి స్థలం మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తహసీల్దార్ సీతారామన్‌ను ఆదేశించారు. గురువారం వార్డుబాటలో ఉన్న మంత్రి పెద్దిరెడ్డిని, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, ఎంవీఐ సుప్రియ కలిసి వినతిపత్రం అందజేశారు. రాగానిపల్లె వద్ద 3 ఎకరాల స్థలం కేటాయించాలని మంత్రిని కోరారు. దీనికి మంత్రి పై విధంగా స్పందించారు. మంత్రికి డీటీసీ, ఎంవీఐ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



లబ్ధిదారులకు సంక్షేమ బావుటా బుక్‌లెట్ ఇస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే వెంకటేగౌడ

పెద్దపంజాణి: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ఎమ్మెల్యే డాక్టర్ వెంకటేగౌడ అన్నారు. గురువారం మండలంలోని సాన్నేపల్లె, చీమనపల్లె, చింతలపల్లె, మాదనపల్లె, కత్తార్లపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. 468 గృహాలను ఆయన సందర్శించి ప్రజలతో మాట్లాడారు. నాలుగేళ్లలో ఆయా కుటుంబాలు ప్రభుత్వ పథకాల రూపేణా పొందిన లబ్ధిని బుక్‌లెట్లతో వివరించారు.

ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు

చింతలపల్లెలో సీసీ రోడ్లు, పుంగనూరు–శంకరాయలపేట రోడ్డు నుంచి కత్తార్లపల్లె వరకూ పక్కా రోడ్డు వేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యేని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. సీఎం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని అవహేళన చేసిన చంద్రబాబు ఇప్పుడేమో అంతకన్నా మెరుగైన పథకాలు అందిస్తానని హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ఆయన మోసపూరిత హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఎవరైనా అర్హులకు పథకాలు అందకుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. రాబోవు ఎన్నికల్లో మరోసారి తమ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెప్ప, జెడ్పీటీసీ సుష్మకీర్తి, పెద్దపంజాణి మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగారెడ్డి, వైస్ ఎంపీపీ జీడీ బాబు, సింగిల్‌విండో మాజీ చైర్మన్ శంకరప్ప, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు హరినాథ్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ పృథ్వీ, ఎంపీడీఓ భాస్కర్, ఏఎంసీ డైరెక్టర్లు ఎర్రబల్లి శ్రీనివాసులు, సురేష్, సర్పంచులు నాగలక్ష్మి, నర్మద, ఎంపీటీసీ మునీశ్వరి, స్థానిక నాయకులు రాజారెడ్డి, రమేష్, ప్రవీణ్, క్రిష్ణప్ప, శంకర్ రెడ్డి, నగేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.కోటి మంజూరు



చెన్నకేశవస్వామి ఆలయం

రొంపిచెర్ల: రొంపిచెర్ల సమీపంలోని పురాతన చెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణానికి రూ.కోటి నిధులను ప్రభుత్వం నుంచి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంజూరు చేయించారని ఆలయ కమిటీ చైర్మన్ కోటా వెంకటరమణ గురువారం తెలిపారు. చెన్నకేశవస్వామి ఆలయానికి మండలంలో సుమారు 15 ఎకరాల మాన్యం ఉంది. ఆలయాన్ని అభివృద్ధి చేయాలని మంత్రి పెద్దిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించారు. రూ.2కోట్లతో ఆలయ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసి దేవదాయశాఖ అధికారులు ప్రభుత్వానికి పంపడంతో తొలి విడతగా రూ.కోటి విడుదల చేశారని తెలిపారు. పనులు ప్రారంభమైన వెంటనే మరో రూ.కోటి విడుదల చేస్తారని చెప్పారు. త్వరలోనే టెండర్లు ఆహ్వానించి పనులకు పూనుకుంటామని, ఆలయంతోపాటు కల్యాణ మండపం, కోనేరు మొదలైన వాటిని కూడా నిర్మిస్తామన్నారు.

కుటీర పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం తోడ్పాటు



సమావేశంలో మాట్లాడుతున్న కుమార్

పుంగనూరు: గ్రామీణ ప్రాంతాలలో మహిళలు కుటీర పరిశ్రమల స్థాపనకు ముందుకువస్తే ప్రభుత్వ పరంగా తోడ్పాటునిస్తామని ఎస్ఎంఈ అడిషనల్ డైరెక్టర్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో మహిళలకు పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, చింతపండు, తేనె సేకరణ..ఇత్యాది కుటీర పరిశ్రమల ఏర్పాటుకు మహిళలు సంఘటితమై వస్తే అందరికీ ఆమోదయోగ్యమైన సెంటర్‌ను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. చింతపండు పరిశ్రమకు ప్రస్తుతం రూ.2 కోట్లు మంజూరైందన్నారు. ఇలాంటి జీవనోపాధుల్లో మహిళలు స్థిరపడి, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సెర్ప్ అధికారి విజయకుమార్, డీపీఎంలు వెంకటేష్, రవి, మధుసూదన్, సూరి, సాంబశివ, ఏపీఎం రవి, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మినిస్ట్రీ ఆఫ్ స్మాల్ స్కేల్ ఎంటర్‌ప్రైజెస్‌పై ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యులకు ఎస్ఎంఈ అడిషనల్ డైరెక్టర్ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చెరుకు రైతులు, చింతపండు, తేనె సేకరణ చేసే కుటుంబాలకు ఒక కామన్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి దాని ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించే కార్యక్రమాలపై సభ్యులతో చర్చించారు. కార్యక్రమంలో సెర్ప్ అధికారితోపాటు డీపీఎంలు, ఏపీఎం క్రిష్ణప్ప, సీసీలు పాల్గొన్నారు.

రైతులు నానో యూరియా వాడాలి

పలమనేరు: సాంప్రదాయ యూరియాకు బదులు నానో యూరియాను రైతులు వాడాలని జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు దేరంగుల సుబ్రమణ్యం కోరారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతున్న సేవలపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని స్థానిక బీజేపీ నాయకులు నిర్వహించారు. తొలుత దేశ ప్రధాని నరేంద్రమోదీ రైతులను ఉద్దేశించి ప్రసంగించిన ప్రత్యక్ష ప్రసారాన్ని టీవీలో రైతులకు చూపెట్టారు. రైతులు కొంటున్న యూరియాపై కేంద్రం సబ్సిడీ ఇస్తోందన్నారు. కార్యక్రమంలో గ్రోమోర్ మేనేజర్ సూర్యనారాయణ, పలువురు రైతులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతతో వ్యాధులు దూరం



మాట్లాడుతున్న డాక్టర్ అనోహి

పలమనేరు: వ్యక్తిగత శుభ్రతతో చాలా వ్యాధులు దూరమవుతాయని పలమనేరు మండల వైద్యాధికారిని అనోహి అన్నారు. పట్టణ సమీపంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రతపై ఆమె అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ, రుతుక్రమ సమయంలో ఆరు గంటలకోసారి శానిటరీ నాప్కిన్స్ మార్చుకోవాలన్నారు. పీరియడ్స్ సయయంలో వేడినీటిని తాగాలన్నారు. అలాగే ఆరోగ్య సూత్రాలను తెలియజేశారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ మహమూద్, వైద్య సిబ్బంది జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

పలమనేరు: సెబ్ కేసుల్లో సీజ్ చేసి పలు వాహనాలను శుక్రవారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్ వద్ద బహిరంగ వేలం వేస్తామని సీఐ ఎల్లయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలి గిన వారు నిర్దీత మొత్తాన్ని డిపాజిట్ రూపంలో చెల్లించి వేలంలో పాల్గొనవచ్చన్నారు.

ఆహార పొట్లాల పంపిణీ

పలమనేరు: పట్టణ సమీపంలోని అనాథలు, యాచకులకు స్థానిక సంఘసేవకుడు మోహన్ గురువారం ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. తాను పేదరికంలో ఉన్నప్పటికీ అన్నం లేని వారికి తన శక్తి మేరకు సాయం చేయాలనే ఉద్దేశంతో ఈ సేవ చేస్తున్నట్టు ఆయన చెప్పారు.

తిరుపతి గంగమ్మకు ప్రత్యేక పూజలు





విశేష అలంకరణలో తిరుపతి గంగమ్మ, అమ్మవారికి మొక్కులు చెల్లిస్తున్న మహిళలు

పెద్దపంజాణి: మండలంలో రాయలపేటలోని తిరుపతి గంగమ్మకు గురువారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి 40 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తిప్రపత్తులతో నిర్వహించారు. అమ్మవారిని విశేషంగా అలంకరించారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. నిర్వాహకులు ఉచిత తీర్థప్రసాదాలు అందజేశారు. పలువురు మొక్కులు చెల్లించారు.

మంచి చేశాం.. ఆదరించండి



సంక్షేమ బావుటా బుక్‌లెట్లను లబ్ధిదారురాలికి ఇస్తున్న ఎమ్మెల్సీ భరత్, నాయకులు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్సీ భరత్

శాంతిపురం: కుల, మత, రాజకీయలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించాలని ఎమ్మెల్సీ భరత్ కోరారు. గురువారం మండలంలోని 121 పెద్దూరు పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఆయా కుటుంబాలు పొందిన పథకాల లబ్ధిని సంక్షేమ విజయ బావుటా బుక్‌లెట్లతో వివరించారు. ఇతర అవసరాలపై ఆరా తీశారు. అర్హులైనప్పటికీ సాంకేతిక కారణాల మూలాన పథకాలు పొందలేని వారిని గుర్తించి, అవి అందేలా చేయడానికి, సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్సీ చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వ హయాంలో లేని విధంగా వివిధ సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లక్షల రూపాయల లబ్ధి చేకూరిందని చెప్పారు. కరోనా కష్టకాలంలో కూడా పథకాల లబ్ధి కొనసాగటం, వలంటీర్ వ్యవస్థ ఎంత చేదోడుగా నిలిచిందో తెలియజేశారు. పొరుగున ఉన్న కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రజలు లాక్‌డౌన్, కోవిడ్ నిబంధనల అమలు సమయంలో ఇబ్బందులు పడ్డా మన రాష్ట్రంలో ఎలాంటి కష్టం రాకుండా సీఎం చూసుకున్నారన్నారు. మహమ్మారి కారణంగా జనం భయంతో ప్రాణభయంతో హడలిపోయినా అలాంటి సమయంలో స్థానిక ప్రజాప్రతినిధిగా అండగా నిలవాల్సిన చంద్రబాబు, ఆయన కుమారుడు హైదరాబాదుకే పరిమితం అయ్యారని విమర్శించారు. అందుబాటులో ఉండి అవసరానికి ఆదుకునే వారికి మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల కోసం 10 కిలోమీటర్లు ప్రయాణించి మండల కేంద్రానికి వెళ్లే అవసరం లేకుండా స్థానికంగానే పంచాయతీ సచివాలయం, వెల్‌నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రం వచ్చాయన్నారు. కార్యక్రమంలో రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి, రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు చంగప్ప, సుకుమార్, స్థానిక సర్పంచ్ వెంకట్రామరెడ్డి, ఎంపీటీసీ రవికుమార్, రెస్కో డైరెక్టర్ రామకృష్ణ, నాయకులు మునిరత్నం గౌడు, బాబురెడ్డి, గజ్జల రమేష్, లోకేష్‌రెడ్డి, మురళీ రెడ్డి, జగన్, చలపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటన విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న ఎంపీడీఓ నాగరాజ

సోమల: మండలంలో ఆగస్టులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనను అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలని ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు కోరారు. గురువారం మండలంలోని వల్లిగట్ల, కామిరెడ్డిగారిపల్లె, కందూరు, నెల్లిమంద, తమ్మినాయనిపల్లె పంచాయతీలకు సంబంధించి కందూరు సచివాలయంలో సోమల, ఇరికిపెంట, నంజంపేట, పొదలగుంటపల్లె, ఎస్.నడింపల్లె పంచాయతీలకు సోమల సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఎంపీపీ, ఎంపీడీఓ నాగరాజు మాట్లాడారు. మండలంలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్ బాషా, తహసీల్దార్ శ్యాం ప్రసాద్ రెడ్డి, ఇన్‌చార్జ్ ఈఓపీఆర్డీ సుధాకర్ కుమార్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, వెల్ఫేర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' సద్వినియోగం చేసుకోండి







కుప్పంరూరల్ : ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్, సోమల: ధ్రువపత్రాలను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, పలమనేరు: టి.వడ్డూరులో..

కుప్పం రూరల్: ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసే పరిస్థితి లేకుండా అధికారులే ఇంటి వద్దకు వచ్చి ధ్రువపత్రాలు ఇచ్చే గొప్ప కార్యక్రమం జగనన్న సురక్ష అని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ అన్నారు. గురువారం పట్టణంలోని 3వ సచివాలయంలో జగనన్న సురక్ష సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడారు. 11 ఎవరికైనా లబ్ధి పథకాలు అందకపోతే ఈ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేస్తామన్నారు. ఇప్పటికే సచివాలయ పరిధిలో 600 మంది లబ్ధి పొందారని, తక్కినవారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రంగయ్య, హంస, గణపతి, ఎంఆర్ సురేష్ పాల్గొన్నారు.

401 మందికి ధ్రువపత్రాల పంపిణీ

సోమల: మండలంలోని నెల్లిమంద సచివాలయ పరిధిలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో 401 మంది లబ్ధిదారులకు వివిధ ధ్రువ పత్రాలను సర్పంచ్ చంద్రకళ, వైస్ ఎంపీపీ సయ్యద్ బాషా ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, ఈఓపీఆర్డీ సుధాకర్ కుమార్, ఆర్ఐ సుబుక్తుల్లా, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ పాల్గొన్నారు.

టి.వడ్డూరులో 99మందికి..

పలమనేరు: ప్రజలకు అవసరమైన ఏ ధ్రువపత్రం కావాలన్నా ఇకపై ఎలాంటి సమస్య లేకుండా ఇంటి వద్దకే చేరుతుందని పలమనేరు రూరల్ మండల కన్వీనర్ బాలాజినాయుడు అన్నారు. గురువారం మండలంలోని టి.వడ్డూరు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మొత్తం 859 కుటుంబాలున్నాయి. ఇంటింటా సర్వేలో 663మందితో మాట్లాడారు. వీరిలో 99మంది తమకు కావాల్సిన సర్టిఫికెట్లకు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో కుల, ఆదాయ, స్థిరనివాస ధ్రువపత్రాలు, రేషన్ కార్డులో మార్పులు, ఇంటిగ్రేటెడ్, ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్లు మొత్తం కలిపి 99 మందికి ధ్రువపత్రాలను పంపిణీ చేశారు.ఎంపీపీ రోజా, జెడ్పీటీసీ సభ్యురాలు మల్లిక, రాష్ట్ర కార్యదర్శి రంగనాథం, గ్రామ సర్పంచ్ మునస్వామి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు విశ్వనాథ రెడ్డి, ఎంపీడీఓ విద్యాసాగర్, ఆస్పత్రి కమిటీ అధ్యక్షులు చెంగారెడ్డి, తహసీల్దార్ కుప్పుస్వామి, తిరుమలేష్, సచివాలయ సిబ్బంది, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బదిలీ టీచర్లకు వీడ్కోలు సన్మానం





బైరెడ్డిపల్లె: నాచుకుప్పం స్కూల్‌లో.., రొంపిచెర్ల : అనసూయమ్మను సన్మానిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

బైరెడ్డిపల్లె: మండలంలోని నాచుకుప్పం ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఇతర స్కూళ్లకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్(గణితం), అమరనాథరెడ్డి(సోషియల్), సత్యం(తెలుగు)ను గురువారం ఘనంగా సత్కరించారు. ఎంఈఓ సాయిలీల మాట్లాడుతూ, ఉపాధ్యాయులు కలిసికట్టుగా నాడు–నేడు పనులను పూర్తిచేయడం సంతోషదాయకమన్నారు. వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 సుబ్రమణ్యం, హెచ్ఎం ప్రకాష్, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

రొంపిచెర్లలో అంగన్‌వాడీ టీచర్‌కు..

రొంపిచెర్ల: ఉద్యోగ విరమణ పొందిన రొంపిచెర్ల–3 అంగన్‌వాడీ టీచర్ అనసూయమ్మను టీచర్లు గురువారం ఘనంగా సన్మానించారు. దద్దాలవారిపల్లెలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శిరీష ఆమె సేవలను ప్రస్తుతించారు. కార్యక్రమంలో టీచర్ సదాశివరెడ్డి, అమరనాయక్, వైఎస్సార్‌సీపీ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు చిన్నమ్మ, వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ నాయకులు ఎల్లప్ప, సీహెచ్ఓ కాంతమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ పంకజ, అంగన్‌వాడీ టీచర్లు అలివేలు, లావణ్య, రమణమ్మ, హసీనా, జయమ్మ, దీప, నాగరత్న, నిర్మలమ్మ, హైమావతి పాల్గొన్నారు.



కల్లూరులో ఏఎన్ఎంను సన్మానిస్తున్న ఎంపీపీ

కల్లూరులో ఏఎన్ఎంకు..

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు–1 సచివాలయంలో ఏఎన్ఎంగా పనిచేస్తూ బదిలీపై పీలేరుకు వెళ్లిన లావణ్యకు గురువారం పంచాయతీ కార్యాలయంలోఎంపీపీ సురేంద్రనాథరెడ్డి వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నాగరాజ ప్రసాద్, సర్పంచ్ షుకూర్, ప్రసాద్, గోవిందరెడ్డి, ఈఓ యుగంధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.